నేటి కందం- నేటికి అందం

కూర్పగ మంచిని సర్కా
రేర్పాటొనరించినట్టి ఎద్యూరప్పన్
తీర్పరిగా భావించుచు
నేర్పరియని నే నొసగెద నీరాజనమున్ !!
(17-5-2018 ఎద్యూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రి అయిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

గోరంతను కొండంతగా
గోబెల్సులా ప్రచారం
మీడియాకెందుకింతా
మితిమీరిన అపచారం
ఒడిగట్టి లాభాశకు
ఒకపక్షం కొమ్ముకాసె
నిష్పాక్షిక నిఘాకన్ను
నీతి దృష్టి వమ్ముచేసె

చురక



-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 17-5-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:221 పేజీలు:6 వెల: రూ.1/-


# భూభారతి తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : మంత్రి పొంగులేటి



నిర్మల్ ,మే 15 : భూభారతి చట్టం అమలుతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శుక్రవారం భూభారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసిన కుంటాల మండలంలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి.అనసూయ సీతక్క, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులకు అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చిందన్నారు.

ప్రజలకు రెవెన్యూ శాఖ సేవలు సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకువస్తామన్నారు. భూ భారతి చట్టం అమలుతో రెవెన్యూ అధికారులే స్వయంగా గ్రామాల్లోకి వచ్చి, గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజల భూ సమస్యల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. వారి భూ సమస్యలకు సంబంధించి భూభారతి చట్టాన్ని అనుసరించి పరిష్కార మార్గాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు మాట్లాడారు.

కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా స్వీకరించిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించిన దరఖాస్తుదారులకు మంత్రులు అధికారుల చేతుల మీదుగా సంబంధిత పత్రాలను అందజేశారు. కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ గ్రామ ప్రజలకు పంపిణీ చేసిన భూములకు సంబంధించి యాజమాన్య హక్కు పత్రాలను అందజేశారు.

ఈకార్యక్రమంలో కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ముధోల్, ఖానాపూర్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, బైంసా, నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లంచాలు తీసుకుంది బీఆర్ఎస్ మంత్రులే : కొండా సురేఖ యూటర్న్

హైదరాబాద్, మే 16: తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఫైళ్ల క్లియరెన్స్ కోసం మంత్రులు డబ్బులు తీసుకుంటారంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అయితే మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యర్థులకు అస్త్రంగా మారాయి. ఇది ప్రభుత్వంలో అవినీతికి నిదర్శనమంటూ వారు విమర్శలు గుప్పించారు.

ఈనేపథ్యంలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యలను కొందరు పూర్తిగా వక్రీకరించారని ఆమె ఆరోపించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు ఏ పని చేయాలన్నా డబ్బులు తీసుకునేవారని నేను అన్నాను. ఆ ప్రభుత్వ మంత్రుల పనితీరును ఉద్దేశించే నేను ఆ వ్యాఖ్యలు చేశాను" అని సురేఖ స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదని, ఈ అంశంపై త్వరలో వీడియో ద్వారా మరిన్ని వివరాలు వెల్లడిస్తానని ఆమె తెలిపారు.

# హైదరాబాద్ లో స్మార్ట్ పోల్స్..ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్స్: రేవంత్ రెడ్డి

## -ఔటర్ రింగ్ రోడ్డులో సోలార్ విద్యుత్‌కు ప్రణాళికలు
## -ఆ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ ఉండకూడదు
## -విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో రేవంత్ సూచనలు



హైదరాబాద్, మే 16:-గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను తీసుకురావాలన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ పరిధిలోని పుట్ పాత్ లు, నాలా ల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. విద్యుత్ శాఖపై సీఎం నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదన్నారు. హై టెన్షన్ లైన్ల ను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని సూచించారు.

ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగబోతోందని అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలు, రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్ ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

### హైదరాబాద్ లో డేటా సెంటర్ ..

భవిష్యత్ లో హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవడం, విద్యుత్ లైన్ల ఆధునీకరణపై దృష్టి సారించాలన్నారు.

### పెరిగిన విద్యుత్ వాడకం

గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందని ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని ముఖ్యమంత్రికి అధికారులు వెల్లడించారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుందని అది 2034- 35 నాటికి 31,808 మెగావాట్ల డిమాండ్ కు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే జీరో కరెంట్ బిల్లులను అర్హులైన వారికి ప్రతి నెల అందజేయాలని అంటూ, వారికి కూడా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు రేవంత్.

# ఎజి హాస్పిటల్లో మిస్ వరల్డ్ భామల సందడి..

## -చికిత్స పొందుతున్న చిన్నారులకు అప్యాయ పలకరింత
## -రోగులకు పండ్లు పంపిణి..
## -అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా
## -నాణ్యమైన వైద్య అందిస్తున్న యాజమాన్యానికి ప్రశంసలు
## -అతిథులుగా వచ్చిన సుందరిమణులకు సత్కారం



హైదరాబాద్, మే 16: మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ కు వచ్చిన అందాల భామలు నగరంలోని ఏఐజీ ఆస్పత్రిని శుక్రవారం వారు సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులను వారు ఆత్మీయంగా పలకరించారు. కాసేపు ముచ్చటించి చిన్నారుల్లో ధైర్యం నింపారు. వారికి కొన్ని బహుమతులను అందించారు.. మరికొందరు రోగులు పండ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వివిధ దేశాలకు చెందిన సుందరి మణులు ఎసి హాస్పిటల్ వైద్య బృందంతో మాట్లాడారు.. అక్కడ అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అతి తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న ఎజి హాస్పిటల్ యాజమాన్యాన్ని భామలు అభినందించారు.. ఈ సందర్భంగా తమ ఆసుపత్రికి వచ్చిన వారిని అక్కడ సిబ్బంది సత్కరించారు.. అలాగే జ్ఞాపికలు అందజేశారు..


# లంచాలు తీసుకుంది బీఆర్ఎస్ మంత్రులే : కొండా సురేఖ యూటర్న్

హైదరాబాద్, మే 16: తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఫైళ్ల క్లియరెన్స్ కోసం మంత్రులు డబ్బులు తీసుకుంటారంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అయితే మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యర్థులకు అస్త్రంగా మారాయి. ఇది ప్రభుత్వంలో అవినీతికి నిదర్శనమంటూ వారు విమర్శలు గుప్పించారు.

ఈనేపథ్యంలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యలను కొందరు పూర్తిగా వక్రీకరించారని ఆమె ఆరోపించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులు ఏ పని చేయాలన్నా డబ్బులు తీసుకునేవారని నేను అన్నాను. ఆ ప్రభుత్వ మంత్రుల పనితీరును ఉద్దేశించే నేను ఆ వ్యాఖ్యలు చేశాను" అని సురేఖ స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదని, ఈ అంశంపై త్వరలో వీడియో ద్వారా మరిన్ని వివరాలు వెల్లడిస్తానని ఆమె తెలిపారు


# సకల సదుపాయాలతో భవిత కేంద్రాలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, మే 16: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె చండూరు మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్‌లో ఏర్పాటు చేయనున్న భవిత కేంద్రం స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం జడ్పీహెచ్ఎస్ లో ఉన్న గదిలో భవిత కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించగా, గది ముందు భాగంలో ఉన్న వరండాకు సైతం గ్రిల్స్ పెట్టించి గదిలా మార్చాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు మౌలిక సదుపాయాలైన ర్యాంప్, టాయిలెట్స్, రైలింగ్, తాగునీరు వంటి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, అంతేకాక వారికి తగ్గట్టుగా కృత్యాధార పద్ధతిలో బోధన ఉండేలా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని, కావునా ప్రతిరోజు రెండు, మూడు లారీలను ఏర్పాటు చేసి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట చండూరు ఆర్డీఓ శ్రీదేవి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీశ్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, తాసీల్దార్ దశరథ, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు ఉన్నారు.

# వర్మి కంపోస్ట్‌తో గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం : డీపీఓ వెంకయ్య




నల్గొండ, మే 16: తడి, పొడి చెత్త సేకరణతో తయారు చేసే వర్మి కంపోస్ట్‌తో గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయంతో పాటు ఉపయోగాలు ఉంటాయని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, దేవరకొండ డివిజనల్ పంచాయతీ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండలం పరిధిలోని కచలాపురం గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్‌లో వర్మి కంపోస్ట్ తయారిపై మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల అధికారులు, సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ వెంకయ్య, దేవరకొండ డీఎల్పీఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. చెత్త నుంచి వర్మి కంపోస్ట్ ఎరువు తయారీపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని సూచించారు.

గ్రామాన్ని జోన్లుగా విభజించుకోవాలని, ప్రతి జోన్‌కు 100 ఇండ్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని వాటితో వర్మి కంపోస్ట్ తయారు చేసి ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో కార్యదర్శులు అలసత్వం వహించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు, చండూర్, గట్టుప్పల్ ఎంపీడీఓలు విజయభాస్కర్, యాదగిరి, మాధవరెడ్డి, ఎస్బీఎం కో ఆర్డినేటర్ మొయినుద్దీన్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# సైనికులకు సంఘీభావంగా తిరంగా ర్యాలీ..

## ఇందిరాగాంధీ స్టేడియం నుండి ప్రారంభం



హైదరాబాద్, మే 16:ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈరోజు విజయవాడలో తిరంగా ర్యాలీని నిర్వహించింది.

ఆపరేషన్ సింధూర విజయోత్సవం సందర్భంగా భారత సైనికులకు సంఘీభావంగా నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బందర్ రోడ్డులోని బెంజ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.

కాగా, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

ఈ ర్యాలీలో వేల సంఖ్యలో ప్రజలు హాజరవ్వడంతో బందర్ రోడ్డు జనసంద్రం

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




హైదరాబాద్, మే 16: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల ( నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుంచి 28 వరకు రెండు సెషన్లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు , ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు జరుగుతాయని వివరించారు. దానికనుగుణంగా ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలన్నారు. పోస్టల్ డిపార్ట్‌మెంట్ పార్సిళ్ల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని ఆదేశించారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్లను జిల్లా విద్యాధికారి కేటాయిస్తారని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతుందని అన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ , జిల్లా మెడికల్ ఆఫీసర్ వెంకట రమణ, ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ, వివిధ శాఖల అధికారులు , జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్, జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, సత్తయ్య, ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి, ట్రాన్స్‌కో ఎస్ఈ రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వానము

(రి.నెం. 283/21)

శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ

మంథని, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ

5వ వార్షికోత్సవ వేడుకలు
కీర్తిరత్న పురస్కార మహోత్సవము

తేది : 18.05.2025 ఆదివారం ఉ॥ 9.00 నుండి సా॥ 5.00 వరకు
వేదిక : శ్రీ జానకిరామ కళ్యాణ వేదిక, తమ్మిచెరువు కట్ట, మంథని.

సభాధ్యక్షులు :
డా. దూడపాక శ్రీధర్ గారు, కవి, రచయిత, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గౌతమేశ్వర సాహితీ సంస్థ

ముఖ్య అతిథి & ఆవిష్కర్త :
డా. వైరాగ్యం ప్రభాకర్ గారు, ప్రముఖ కవి, విమర్శకులు

గౌరవ అతిథులు :
డా. పెంట రాజేష్ గారు, ప్రముఖ సామాజిక కార్యకర్త
శ్రీ ఒమర్ ఏజాస్ ఖాన్ గారు, రచయిత, పారిశ్రామికవేత్త
శ్రీ పిట్టల రవిబాబు గారు, ప్రముఖ పర్యావరణవేత్త

విశిష్ట అతిథులు :
శ్రీ పార్ల వేణుగోపాలరావు గారు, ప్రముఖ కవి, సమీక్షకులు
శ్రీమతి అనుశ్రీ గౌరోజు గారు, ప్రముఖ కవయిత్రి, శ్రీపదాలు ప్రక్రియ సృష్టికర్త
శ్రీ జే.వి.రాజు గారు, శ్రీపదాలు గ్రూప్ అడ్మిన్
శ్రీ కొత్త శ్రీనివాస్ గుప్తా గారు, విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షులు
శ్రీ మేడగోని రాజమౌళి గౌడ్ గారు, సనాతన ధర్మ ప్రచారకులు
శ్రీ కోదాటి ప్రవీణ్ గారు, రక్తదాత 56 సార్లు

ఆత్మీయ అతిథులు :
శ్రీ యాదగిరి శ్రీనివాస్ గారు, సేంద్రియ వ్యవసాయ పరిశోధకులు
శ్రీ కర్నే రాజు గారు, పాకశాస్త్ర నంది అవార్డు గ్రహీత

వ్యాఖ్యానం : శ్రీ శ్రీధరాచార్యులు గారు

ఆహ్వానించువారు :
శ్రీమతి యనమండ్ర వరలక్ష్మి, జాతీయ మహిళా అధ్యక్షురాలు
శ్రీమతి మణి రాయల్, జాతీయ సహాయ కార్యదర్శి

# జీవనశైలి రుగ్మతగా రక్తపోటు

## (17 మే "ప్రపంచ హైపర్‌టెన్షన్ (రక్తపోటు) దినం" సందర్భంగా)

హైపర్‌టెన్షన్ లేదా రక్తపోటు లేదా బ్లడ్ ప్రెజర్ (బిపీ) అనేది అత్యంత ప్రమాదకర సైలెంట్ కిల్లర్ రుగ్మత. రక్తపోటు వల్ల హృదయనాళ సమస్యలు బయటపడి స్ట్రోక్, గుండె వైఫల్యం లేదా హార్ట్ ఫెయిల్యూర్, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ లాంటి సమస్యలు ఉత్పన్న అవుతాయి. ఎలాంటి రోగ లక్షణాలు లేదా హెచ్చరికలు చూపకుండా నిశ్శబ్దంగా ప్రవేశించి ప్రమాదకర పరిస్థితులలోకి నెడుతుంది. రక్తనాళాల గోడలపై అధిక రక్త పీడనం కలిగిస్తూ హైపర్‌టెన్షన్ రుగ్మతకు దారి తీస్తుంది. ఎలాంటి చికిత్స తీసుకోని యెడల తీవ్రమైన గుండె జబ్బులు, కిడ్నీ ఫెయిల్యూర్, స్ట్రోక్, హార్ట్ అటాక్, కార్డుయోవాస్కులార్ సమస్యలు ఉత్పన్నం అవుతాయి. అత్యంత ప్రాణాంతక వ్యాధుల్లో ఒకటైన హైపర్‌టెన్షన్ రుగ్మతకు ముందు జాగ్రత్తలు తీసుకునే వీలుంది. వయస్సుతో పాటు పెరిగే రక్తపోటు అన్ని సామాజిక-ఆర్థిక వర్గాలు, అన్ని రకాల ఆదాయ వ్యక్తులను పీడించవచ్చు. 2025 చివరకు ప్రపంచవ్యాప్తంగా 20 శాతం వరకు హైపర్‌టెన్షన్ రోగులు పెరిగి దాదాపు 1.50 బిలియన్ ప్రజలను ఇబ్బంది పెట్టవచ్చు. వయోవృద్ధులు, వయోజనుల్లో దాదాపు 45 శాతం మానవాళి రక్తపోటు బారిన పడవచ్చని అంచనా వేస్తున్నారు.

ప్రపంచ రక్తపోటు దినం:

రక్తపోటు సమస్య ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్త తీసుకున్న వారు హైపర్‌టెన్షన్ రుగ్మతకు దూరంగా ఉంటారు. ముందు జాగ్రత్తలను నిర్లక్ష్యం చేసిన వారిలో ఈ రుగ్మత ప్రారంభమై జీవితకాలం మనల్ని పట్టి పీడిస్తుంది. రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ రుగ్మత పట్ల ప్రజ?? అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 17 మే రోజున "ప్రపంచ రక్తపోటు దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. రక్తపోటు రాకుండా తీసుకోవలసిన అవసరం, రక్తపోటు రుగ్మతతో బాధపడుతున్న ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్తపోటు రాకుండా తీసుకోవలసా జీవనశైలి మార్పులను వైద్య శాఖతో పాటు నిపుణులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తపోటు నివారణ, రోగ నిర్ధారణ, తరుచుగా బిపీ చెక్ చేసుకోవడం, తగు చికిత్సలను ప్రజలకు అవగాహన కల్పించాలి. సిస్టోలిక్ బిపీ 130 ఎంఎల్ దాటడం, డయోస్టోలిక్ బిపీ 80 ఎంఎల్ కన్న అధికంగా ఉండడం హైపర్‌టెన్షన్ రుగ్మతకు సూచనగా నిర్ధారిస్తారు.

ప్రపంచ రక్తపోటు దినం-2025 ఇతివృత్తం:

ప్రపంచ రక్తపోటు దినం-2025 ఇతివృత్తంగా "బిపీని చెక్ చేయించుకొండి, నియంత్రించండి, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించండి" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. తరుచుగా బిపీ పరీక్ష చేయించుకొని వైద్యుల సలహాలు పాటించడం, జీవనశైలిని తగు రీతిలో మార్చుకోవడం వల్ల రక్తపోటు రాకుండా జీవితం సాఫీగా సాగుతుంది. దాదాపు 50 శాతం వరకు వ్యక్తుల్లో బయట సాధారణంగా ఉండే బిపీ రీడింగు ఆసుపత్రిలో వైద్యులు పరీక్ష చేయించుకున్నపుడు ఒత్తిడి లేదా ఆందోళనలు పెరిగి అధిక బిపీని చూపిస్తుంది. దీనినే 'వైట్ కోట్ హైపర్‌టెన్షన్'గా నామకరణం చేస్తారు.

బిపీ అదుపుకు లేదా నివారణకు మార్గాలు:

బిపీ రాకుండా ఉండడానికి లేదా/మరియు బిపీ పెరగకుండా ఉండడానికి తగు సూచనలు పాటిస్తే జీవితం సాఫీగా సాగుతుంది. ప్రతి రోజు శారీరక వ్యాయామం చేయడం, కార్బోహైడ్రేట్లు/షుగర్స్‌ను తగ్గించడం, అధిక పొటాషియం ఉన్న ఆహారం తీసుకోవడంతో పాటు సోడియంను తగ్గించడం, ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్‌ను పూర్తిగా తగ్గించడం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం, ఆల్కహాల్ సేవనాన్ని మానడం, అధిక ఒత్తిడిని నివారించడం, తగు సమయం నిద్ర పోవడం, విశ్రాంతి తీసుకోవడం, ఉల్లిపాయలను అధికంగా తీసుకోవడం, ప్రోటీన్లు అధికంగా ఉన్న పోషకాహారాన్ని తీసుకోవడం, కెఫీన్ అధికంగా ఉన్న టీ/కాఫీలను తగ్గించడం లాంటి జీవనశైలి మార్పులు బిపీ రుగ్మతను దూరం చేయడం లేదా బిపీ ఉన్న వారికి ఆరోగ్య కుదుటపడడం జరుగుతుంది.

మంచి ఆహారపు అలవాట్లు, నిత్య వ్యాయామాలు, పొగ/ఆల్కహాల్ దురలవాట్లకు దూరంగా ఉండడం, ఒత్తిడి పెరగకుండా జాగ్రత్త పడడం, సరైన సమయం నిద్ర పోవడం, తరుచుగా బిపీ పరీక్షలను చేయించుకోవడం, బిపీ ఉన్న వారు వైద్యుల సూచనలు పాటించడం, లాంటి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని అందరూ తెలుసుకోవాలి. రక్తపోటు పెరిగితే గుండె, కిడ్నీలు, నేత్రాలు, మెదడు లాంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని, చివరకు అకస్మాత్తుగా ప్రాణాలు కూడా పోతాయని మరువరాదు. మన బిపీ మన చేతుల్లోనే ఉంటుంది. ఒక్కసారి అధిక బిపీ నిర్ధారణ అయితే జీవితకాలం నియంత్రణలో ఉంచుకోవడానికి ఔషధాలు వాడాల్సి ఉంటుంది. బిపీ రుగ్మత రావద్దు, వస్తే జీవితాంతం మన వెంటే వస్తూ, మనకు నిత్య వేదనలను మిగుల్చుతుందని తెలుసు కోవాలి. దీపం (ఆరోగ్యం) ఉన్నప్పుడే ఇల్లు (దేహాన్ని) చక్క పెట్టుకొంది. బిపీ హద్దులు దాటితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సవరించిన సెక్షన్ 80-ఐఏసీ ప్రకారం 187 అంకుర సంస్థలకు పన్ను మినహాయింపును ఆమోదించిన డీపీఐఐటీ

న్యూఢిల్లీ, మే 16:పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) ఆదాయపు పన్ను చట్టంలోని సవరించిన సెక్షన్ 80-ఐఏసీ ప్రకారం, 187 అంకుర సంస్థలకు ఆదాయపు పన్ను మినహాయింపునకు ఆమోదం తెలిపింది. దేశంలో అంకుర సంస్థలకు ఊతమిచ్చే దిశగా ఇదో ముఖ్యమైన ముందడుగు. ఏప్రిల్ 30న జరిగిన అంతర మంత్రిత్వ బోర్డు (ఐఎంబీ) 80వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

డీపీఐఐటీ ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం- అర్హత కలిగిన అంకుర సంస్థలకు అవి ప్రారంభించిన తేదీ నుంచి పదేళ్ల వ్యవధిలోపు వరుసగా ఏవైనా మూడేళ్ల లాభాలపై 100 శాతం ఆదాయపు పన్ను మినహాయింపునకు ఇది అనుమతిస్తుంది. ఆవిష్కరణలు, ఉద్యోగ కల్పన, సంపద సృష్టిని ప్రోత్సహించేలా వర్ధమాన వ్యాపారాలకు అవి పుంజుకొంటున్న దశలో చేయూతనివ్వడానికి ఈ పథకాన్ని రూపొందించారు.

79వ ఐఎంబీ సమావేశంలో 75 అంకుర సంస్థలు, 80వ సమావేశంలో 112 అంకుర సంస్థలు ఆమోదం పొందాయి. దీంతో, ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి 3,700 కు పైగా అంకుర సంస్థలకు మినహాయింపులు మంజూరయ్యాయి.

సెక్షన్ 80-ఐఏసీ కింద ప్రయోజనాలను పొందేందుకు అంకుర సంస్థల అర్హత వ్యవధిని పొడిగిస్తూ 2025?26 కేంద్ర బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. ఇప్పుడు 2030 ఏప్రిల్ 1 కన్నా ముందు స్థాపించిన అంకుర సంస్థలకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉంది. తద్వారా, ఈ పన్ను మినహాయింపు ద్వారా ప్రయోజనం పొందడానికి కొత్త సంస్థలకు మరింత సమయం, అవకాశం లభిస్తుంది.

ప్రస్తుతం డీపీఐఐటీ ప్రవేశపెట్టిన సవరించిన మదింపు విధానం ద్వారా దరఖాస్తు ప్రక్రియ మరింత నిర్మాణాత్మకంగా, పారదర్శకంగా మారింది. పూర్తి చేసిన దరఖాస్తులను ఇప్పుడు 120 రోజుల్లోపు సమీక్షిస్తారు. ఇది వేగంగా నిర్ణయం తీసుకోవడాన్ని ప్రోత్సహించడంతో పాటు విధానపరమైన జాప్యాలను తగ్గిస్తుంది.

తాజా దశలో ఆమోదం పొందని అంకుర సంస్థల దరఖాస్తులను తిరిగి మూల్యాంకనం చేసి, మెరుగుపరచుకునేలా ప్రోత్సహిస్తారు. సాంకేతిక ఆవిష్కరణలు, మార్కెట్ సామర్థ్యం, పరిమాణంతోపాటు ఉపాధి- ఆర్థిక వృద్ధికి తాము అందించిన సహకారాన్ని వివరించడంపై దరఖాస్తుదారులు ప్రధానంగా దృష్టి సారించాలని డీపీఐఐటీ సూచించింది.

స్వయంసమృద్ధ, ఆవిష్కరణ ఆధారిత నవభారత లక్ష్యానికి అనుగుణంగా బలమైన, భవిష్యత్ సన్నద్ధమైన అంకుర సంస్థలను ప్రోత్సహించడంలో ప్రభుత్వ అంకిత భావం ఈ నిరంతర ప్రోత్సాహక చర్యల ద్వారా స్పష్టమవుతోంది.

పన్ను మినహాయింపు ప్రక్రియ, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు వివరాలపై మరింత సమాచారం స్టార్టప్ ఇండియా అధికారిక పోర్టల్‌లో అందుబాటులో ఉందని ప్రతినిధి తెలిపారు.

# యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ అజయ్ కుమార్ పదవీబాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, మే 16:యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ అజయ్ కుమార్ ఈ రోజు పదవీప్రమాణం స్వీకరించారు. కమిషన్‌లో అత్యంత సీనియర్ సభ్యుడైన లెఫ్టినెంట్ జనరల్ రాజ్ శుక్లా (రిటైర్డ్) డాక్టర్ అజయ్ కుమార్ చేత ప్రమాణం చేయించారు. డాక్టర్ అజయ్ కుమార్ రక్షణ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా పనిచేశారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), కాన్పూర్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బి.టెక్. చదివిన డాక్టర్ అజయ్ కుమార్... అమెరికాలోని మినెసోటాలో అప్లయిడ్ ఎకనామిక్స్‌లో ఎం.ఎస్. చేశారు. అమెరికాలోనే మినెసోటా విశ్వవిద్యాలయానికి చెందిన కార్ల్‌సన్ మేనేజ్‌మెంట్ స్కూల్‌లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో పీహెచ్‌డీని పొందారు. యూమిటీ విశ్వవిద్యాలయం 'ఆనరరీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ'ని ఆయనకు 2019లో ప్రదానం చేసింది.

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) 1985 బ్యాచ్‌లో కేరళ కేడరుకు చెందిన అధికారి డాక్టర్ అజయ్ కుమార్. 35 సంవత్సరాలకు పైగా ప్రతిష్ఠాత్మక వృత్తి జీవనంలో భాగంగా ఆయన కేరళ ప్రభుత్వంతో పాటు కేంద్రంలోనూ కీలక పదవులు నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో చూస్తే ఎలక్ట్రానిక్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం మేనేజింగ్ డైరెక్టరు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ ఆయనను వరించిన ముఖ్య పదవులు . కేంద్రంలో సైన్స్-టెక్నాలజీ డైరెక్టరుగా, కమ్యూనికేషన్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శిగా, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటరుకు డైరెక్టర్ జనరల్‌గా, ఎలక్ట్రానిక్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా, డిఫెన్స్ ప్రొడక్షన్ కార్యదర్శిగా ప్రధాన పదవులను డాక్టర్ అజయ్ కుమార్ నిర్వహించారు. రక్షణ శాఖలో కార్యదర్శిగా ఇటీవలి వరకు తన సేవలను అందించారు.

ఇ-గవర్నెన్స్ కార్యక్రమాలను ఎన్నిటినో ప్రవేశపెట్టడంలో డాక్టర్ అజయ్ కుమార్ ప్రమేయం ఉంది. ఈ కార్యక్రమాల్లో... పింఛనుదారులకు ఉద్దేశించిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ "జీవన్ ప్రమాణ్", ప్రజా కేంద్రిత వేదిక 'మైగవ్' (ఎంఐజీఓవీ), ప్రధానమంత్రి పాల్గొనే డిజిటల్ వీడియో కాన్ఫరెన్స్ వేదిక 'ప్రగతి', బయో-మెట్రిక్ హాజరు వ్యవస్థ, ఏఐఐఎంఎస్‌లో ఓపీడీ నమోదు వ్యవస్థ, క్లౌడ్ సేవల ప్రదాత సంస్థలు ఉపయోగించుకొనేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ "క్లౌడ్ ఫస్ట్" విధానం వంటివి... కొన్ని.

అనేక జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో డాక్టర్ అజయ్ కుమార్ వ్యాసాలు రాశారు. అంతేకాకుండా, ఆయన పలు అవార్డులు కూడా అందుకున్నారు. వాటిలో జాతీయ స్కౌట్స్ అండ్ గైడ్స్ 1994లో ఇచ్చిన "సిల్వర్ ఎలిఫెంట్" పతకం, దేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమను ప్రోత్సహించినందుకుగాను 2012లో "ఎలక్ట్రానిక్స్ లీడర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు, ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ 2015లో ఇచ్చిన "టెక్నొవేషన్ సారాభాయ్ అవార్డు", కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లయన్సెస్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ 2017లో ప్రదానం చేసిన "ఛాంపియన్ ఆఫ్ ఛేంజ్" వంటి పురస్కారాలు ఉన్నాయి.

# మత్స్య రంగ పురోభివృద్ధిపై ప్రధాని నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, మే 16:మత్స్య రంగాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై నేడు నిర్వహించిన ఓ సమావేశానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. "మేము ఈ రంగానికి చాలా ప్రాధాన్యమిస్తాం. ఈ రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి విస్తృతంగా కృషి చేశాం. మన మత్స్యకారులకు రుణం, మార్కెట్లకు మరిన్ని అవకాశాలను కల్పించాం" అని శ్రీ మోదీ అన్నారు.

"మత్స్య రంగాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించాను. మేము ఈ రంగానికి చాలా ప్రాధాన్యమిస్తాం. ఈ రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి విస్తృతంగా కృషి చేశాం. అలాగే మన మత్స్యకారులకు రుణం, మార్కెట్ల కోసం మరిన్ని విస్తృతమైన అవకాశాలను కల్పించాం. ఎగుమతులను పెంచడం, లోతైన సముద్ర ప్రాంతాల్లో చేపలు పట్టడం అంశాలపై నేటి సమావేశంలో మేధోమథనం జరిగింది."

# జాతీయ భద్రత దృష్ట్యా సెలెబీ, దాని అనుబంధ సంస్థల సెక్యూరిటీ అనుమతుల రద్దు... బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) నిర్ణయం

న్యూఢిల్లీ, మే 16:జాతీయ భద్రతకు ప్రాధాన్యమిస్తూ సెలెబీ, దాని అనుబంధ సంస్థలకు ఇచ్చిన సెక్యూరిటీ అనుమతులను బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) రద్దు చేసింది.

దేశం, పౌరుల భద్రత కంటే ఏదీ ముఖ్యం కాదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలు, ప్రజా భద్రతే ప్రధానమని, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని పేర్కొన్నారు.

అదే సమయంలో ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా, సరకు రవాణా, సేవలు ప్రభావితం కాకుండా అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు పౌర విమానయాన శాఖ కట్టుబడి ఉంది. ప్రయాణీకులు, కార్గో సేవలకు అంతరాయం కలగకుండా అన్ని ప్రభావిత ఎయిర్ పోర్టుల్లోనూ తగిన ఏర్పాట్లు చేశారు.

ఈ పరిస్థితిని మంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రవాణాకు ఎటువంటి విఘాతం కలక్కుండా మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు విమానాశ్రయ నిర్వాహకులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. అలాగే సెలెబీలో పనిచేస్తున్న ఉద్యోగులను కొనసాగించేందుకు, వారి సేవలను ఉపయోగించుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. "కార్యకలాపాలు సజావుగా సాగడానికి, అత్యవసర సమస్యలను సమర్థంగా పరిష్కరించడానికి ప్రత్యేక బృందాలను పంపిస్తున్నాం. జాతీయ భద్రతకు ప్రాధాన్యమిస్తూ.. దేశవ్యాప్తంగా ప్రయాణ, రవాణా సౌకర్యాలకు ఇబ్బంది కలగకుండా చూస్తాం" అని మంత్రి అన్నారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి : సీపీఐ నేత అందె అశోక్




హైదరాబాద్, మే 16:చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలను కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. చేర్యాల మండలంలోని వీరన్నపేటలో ఇవాళ సీపీఐ గ్రామశాఖ 2వ మహాసభ జరిగింది.

ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏరాటు చేస్తే ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. చుంచనకోట నుంచి వీరన్నపేట మీదుగా జనగామ, సిద్దిపేట జాతీయ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. చేర్యాలలో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నబోయిని శ్రీనివాస్, దండబోయిన వెంకటేశ్, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, పొన్నబొయిన మహేందర్, నంగి సత్తయ్య పాల్గొన్నారు. అనంతరం గ్రామ కమిటీ కార్యదర్శిగా పొన్నబోయిన శ్రీనివాస్, సహాయదర్శులుగా చిగుళ్ల నరేష్, బింగి లింగం, కోశాధికారిగా చిగుళ్ల నాగరాజు, సోషల్ మీడియా అధ్యక్షుడిగా పిల్లికండ్ల నర్సింహులు ఎన్నికయ్యారు.

# భద్రతా సిబ్బందిని ఢిల్లీ ఎయిమ్స్‌లో పరామర్శించిన కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, మే 16:ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల కొండల్లో 31 మంది నక్సలైట్లను హతమార్చిన సమయంలో గాయపడి, ఢిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో చికిత్స పొందుతున్న భద్రతా సిబ్బందిని కేంద్ర హోం, సహకార శాఖా మంత్రి శ్రీ అమిత్ షా ఈరోజు పరామర్శించారు.

ఎక్స్ వేదికగా చేసిన ఒక పోస్టులో శ్రీ అమిత్ షా ఇలా పేర్కొన్నారు: "మన భద్రతా దళాలు శౌర్యంతో నక్సలిజం జాడలను పూర్తిగా తుడిచేస్తున్నాయి". ఈరోజు, ఢిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌ను సందర్శించి, ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల కొండల్లో 31 మంది నక్సలైట్లను హతమార్చిన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో గాయపడిన భద్రతా సిబ్బందిని కలిశాను. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నాను. దేశం వారిపై నమ్మకం ఉంచిందని, వారిని చూసి గర్విస్తున్నదని వారితో చెప్పాను.

ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో 21 రోజుల పాటు మొక్కవోని ధైర్యంతో మన సైనికులు నిరంతర ఆపరేషన్ నిర్వహించి 31 మంది నక్సలైట్లను హతమార్చారని శ్రీ అమిత్ షా తెలిపారు. ఈ సైనికుల ధైర్య సాహసాలను చూసి దేశం మొత్తం గర్విస్తోందని ఆయన పేర్కొన్నారు.

# భద్రాచలంకు పాదయాత్రగా బయలుదేరిన హనుమాన్ మాలదారులు

ఖమ్మం, మే 16:హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన హనుమాన్ మాలదారులు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి శుక్రవారం నెక్కొండ మండలంలోని దీక్షకుంట గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరారు. దీక్షకుంటలో ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టుకున్న తరువాత హనుమాన్ మాలదారులు భక్తి పారవశ్యంతో పాదయాత్ర చేపట్టారు.

180 కిలోమీటర్ల పాదయాత్రను ఐదు రోజుల్లో పూర్తిచేసి హనుమాన్ జయంతి రోజు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఇరుముడి మొక్కలు చెల్లించి దీక్షను పూర్తి చేయనున్నట్లు మాలదారులు తెలిపారు. భక్తి పారవశ్యం పెంపొందించే విధంగా మాలదారుల పాదయాత్ర గ్రామాల్లో కొనసాగుతోంది. కాగా, అక్కినపల్లి వెంకటేష్, అక్కినపల్లి సిద్ధార్థ, పొగాకు రమేష్, మండల మహేష్, మండల అన్వేష్, పనుకంటి స్వామి రావు, మనుభూతుల శివాజీ, జక్కుల రవి, వల్లబోధి హరినాథ్ స్వాముల పాదయాత్ర శుక్రవారం నెక్కొండ మండలంలో కొనసాగింది.

# ఆపరేషన్ సిందూర్‌ను సమర్థించిన అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్

## భారత రక్షణ వ్యవస్థలతో పోలిస్తే చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ ఎందుకూ పనికిరావు

న్యూ డిల్లీ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఉగ్రవాదాన్ని పోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్ సమర్థించారు. పాక్‌పై భారత్ దాడి, రక్షణాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్‌లోని ఏ ప్రదేశంలోనైనా ఎప్పుడైనా దాడి చేయగలమన్న సందేశాన్ని దాయాదికి పంపిందన్నారు.ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడేకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జాన్ స్పెన్సర్ మాట్లాడుతూ.. భారత రక్షణ వ్యవస్థలతో పోలిస్తే చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ చాలా బలహీనమని అభిప్రాయపడ్డారు. భారత్ సామర్థ్యం ముందు అవి ఎందుకూ పనికిరావన్నారు. 'అటు దాడికి అవసరమైన దూకుడును, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని భారత్ చూపించింది. పాక్ డ్రోన్ దాడులు, హై-స్పీడ్ క్షిపణులను ఎదుర్కోవడంతో సహా తనను తాను విజయవంతంగా రక్షించుకోవడంలో భారత్ విజయవంతమైంది. పాక్‌ను ఎప్పుడైనా, ఎక్కడైనా దెబ్బ కొట్టగలమని నిరూపించింది. భారత్‌పై దాడికి చైనా వైమానిక రక్షణ వ్యవస్థను పాక్ ఉపయోగించింది. అవి ఘోరంగా విఫలమయ్యాయి. భారత సామర్థ్యం ముందు అవి నిలువలేకపోయాయి. భారతదేశ అధునాతన సైనిక సామర్థ్యానికి బ్రహ్మోస్ క్షిపణి నిదర్శనం. చైనా, పాక్ వైమానిక రక్షణ వ్యవస్థలను బ్రహ్మోస్ ధ్వంసం చేసేసింది' అంటూ భారత్ సామర్థ్యాన్ని కీర్తించారు.కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్‌తో గట్టి బదులు తీర్చుకున్న విషయం తెలిసిందే. దీనికి ప్రతిదాడిగా మే 10న భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇస్లామాబాద్ డ్రోన్, క్షిపణి దాడులకు యత్నించింది. దీంతో భారత్ పాక్ భూభాగంలోని 11 వైమానిక స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులకు భారత్ 'బ్రహ్మోస్' క్షిపణులను వాడింది.

# స్నేహహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నదానం

హైదరాబాద్, మే 16: బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స కోసం వివిధ ప్రాంతాలనుంచి వచ్చే రోగుల సహాయకుల కోసం కేబీఆర్ పార్కు వాకర్లు స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతివారం అన్నదానం కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. స్నేహ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం 300 మందికి అన్నదానం నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మహ్మద్ ఖతాల్ హుస్సేన్, భరత్ భూషణ్, రామ్‌కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక్‌నగర్‌లో మంచినీటి సమస్యలు పరిష్కరించాలి : జూబ్లీహిల్స్ కార్పొరేటర్

హైదరాబాద్, మే 16: జూబ్లీ హిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని వినాయక్‌నగర్ బస్తీలో కొన్ని వీధుల్లో లోప్రెషర్ సమస్యలతో జనం ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ జలమండలి అధికారులను కోరారు. శుక్రవారం స్థానికుల ఫిర్యాదుల మేరకు జలమండలి తట్టిఖానా సెక్షన్ మేనేజర్ రాంబాబుతో కలిసి వినాయక్‌నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్‌కు స్థానికులు సమస్యలు వివరించారు.

వినాయక్‌నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలోని కొన్ని వీధుల్లో లోప్రెషర్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, తక్కువ ప్రెషర్‌తో వచ్చే నీరు సరిపోవడంలేదని స్థానికులు ఫిర్యాదుచేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే అత్యవసరంగా కొత్త లైన్ వేయించాలని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ జలమండలి అధికారులను కోరారు.

# కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు



హైదరాబాద్, మే 16:కూకట్‌పల్లి పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 27, కాలీఫ్లవర్ 23, దొండ 25, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీరా 18, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కందగడ్డ 75, ఉల్లిపొరక 35కు అమ్ముడవుతున్నాయి.అదేవిధంగా ఉల్లిగడ్డ 18, మామిడి కాయ (1) 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 11, చామగడ్డ 31, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు (12) 60 నుంచి 70, మునగకాయ (1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70 ధర పలుకుతున్నాయి. ఈ ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# ఆర్‌ఓఆర్‌లతో ఆధార్ అనుసంధాన ప్రక్రియను రాష్ట్రాలు పూర్తి చేయాలి: కేంద్ర మంత్రి శ్రీ చంద్రశేఖర్ పెమ్మసాని

న్యూఢిల్లీ, మే 16:రికార్డ్స్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్)- ఆధార్ అనుసంధాన ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి శ్రీ చంద్రశేఖర పెమ్మసాని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఇది భూమి యాజమాన్య హక్కుకు డిజిటల్ గుర్తింపును ప్రసాదించే, తప్పుడు గుర్తింపునకు స్వస్తి పలికే, అగ్రిస్టాక్ (ఆణతీతిబబిజీఈన), పీఎం-కిసాన్ (ఖఓ-ఐమొంౠ), పంట బీమా వంటి ప్రయోజనాలను నిజమైన లబ్ధిదారులకు అందించేలా జాగ్రత్తలు తీసుకోవడంలో సహాయకారిగా నిలిచే ఓ ముఖ్య సంస్కరణగా ఈ అనుసంధాన ప్రక్రియ ఉపయోగపడుతుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డుల ఆధునికీకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో సర్వే, రీసర్వే అంశంపై రెండు రోజుల జాతీయ కార్యశాలను మంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... రీసర్వే, డిజిటలీకరణ, కాగిత రహిత కార్యాలయాలు, న్యాయస్థానాల్లో కేసుల నిర్వహణ, ఆధార్ అనుసంధానం వంటి సంస్కరణలు ఒక సమగ్రమైన, పారదర్శకమైన భూ పరిపాలన అనుబంధ విస్తారిత వ్యవస్థను ఆవిష్కరించనుంది. రికార్డులు సరిగా ఉన్నప్పుడు, సరైన సర్వేలను నిర్వహించే ప్రక్రియ భూమి ఆర్థిక సామర్థ్యాన్ని పెంచుతుందని, బ్యాంకులు రుణాలను నమ్మకంగా ఇవ్వగలుగుతాయని, వ్యాపారులు నిశ్చింతగా పెట్టుబడి పెట్టేందుకు వీలు ఉంటుందని, రైతులు వ్యావసాయిక సహాయాన్ని అందుకోగలుగుతారని మంత్రి వివరించారు.

స్పష్టమైన, నిర్ణయాత్మకమైన, ప్రస్తుత భూ రికార్డులను అందుబాటులోకి తీసుకు రావాలన్న దీర్ఘకాలంగా ఉంది. ఈ పనిని నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. డిజిటలీకరణ, అనుసంధానం, సాంకేతికత.. ఆధారంగా ఆధునికీకరణ చేయడం ద్వారా భూ యాజమాన్య నిర్వహణలో మార్పును తీసుకురావాలనే ఉద్దేశంతో డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమాన్ని అమలుచేయాలని నిర్ణయించామని ఆయన వివరించారు.

"వేగవంతమైన హైవేలు, స్మార్ట్ నగరాలు, భద్రమైన గృహనిర్మాణం, దీర్ఘకాలం పాటు మనుగడలో ఉండే వ్యవసాయం.. వీటిని మనం కోరుకుంటున్నట్లయితే ఈ ప్రయత్నాలను మొదలుపెట్టవలసి ఉంటుంది" అని మంత్రి ప్రధానంగా చెప్పారు.

డిఐఎల్ఆర్ఎంపీలో భాగంగా తగినంత ప్రగతి చోటుచేసుకొందని, అయితే సర్వే, రీసర్వే ఇప్పటి వరకు కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే పూర్తయిందని ఆయన వెల్లడించారు. ఎందుకంటే ఈ పని ఒక విస్తృత పాలనపరమైన, సాంకేతికత ప్రధానమైన, ప్రజల భాగస్వామ్యంతో కూడిన కసరత్తు అని ఆయన వ్యాఖ్యానించారు.

భారత్‌లో భూమి అంటే అది ఒక్క భౌతిక ఆస్తి మాత్రమే కాదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. అది గుర్తింపు, భద్రత, ఆత్మగౌరవాల ప్రతీక అని ఆయన అభివర్ణించారు. మన దేశ పౌరుల్లో సుమారు 90 శాతం మందికి భూమి అన్నా, స్థిరాస్తి అన్నా వారి దృష్టిలో మిగిలిన అన్నింటి కన్నా చాలా విలువైన ఆస్తి అని మంత్రి అన్నారు. అయినప్పటికీ, కచ్చితంగా లేని, లేదా పాత భూమి రికార్డులు దీర్ఘకాలంగా విస్తృతమైన వివాదాల్లో చిక్కుబడిపోవడానికి, అభివృద్ధిలో జాప్యానికి గురవడానికి, లేదంటే న్యాయం జరగని స్థితికి లోను కావడానికి కారణమయ్యాయని తెలిపారు. మన న్యాయ సంబంధ గణాంకాలను బట్టి చూస్తే, కింది కోర్టుల్లో ప్రతి వందలో 66కు పైగా సివిల్ కేసులు భూమి-స్థిరాస్తి వివాదాలతో ముడిపడ్డవే. చివరకు సర్వోన్నత న్యాయస్థానంలోనూ, పెండింగు పడ్డ వివాదాల్లో నాలుగింట ఒక వంతు భూసంబంధమైనవే. అందువల్ల ఇది అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాలకు చేరవేయాలనే భావనకు ఒక సవాలును విసురుతోందని మంత్రి అన్నారు.

మన పాత సర్వేలు 100 సంవత్సరాల కిందటివి. అవి 1880 మొదలు 1915 మధ్య కాలంలో నిర్వహించినవి. అప్పట్లో గొలుసులు, క్రాస్-స్టాఫ్ వంటి పరికరాలను ఉపయోగించారని మంత్రి చెప్పారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పన్ను విధించే విషయమై స్థిరాస్తి ఎల్లలు, స్థిరాస్తి విలువ, స్థిరాస్తిపై యాజమాన్య హక్కులు.. వీటికి సంబంధించిన సిసలైన సర్వేలు ఎప్పటికీ పూర్తి కాలేదని కూడా ఆయన వివరించారు. సర్వే చేయడానికి ప్రయత్నాలు చేసిన రాష్ట్రాలు ఈ ప్రక్రియలో క్షేత్ర వాస్తవికత, ముసాయిదా మ్యాపుల ప్రచురణ, అభ్యంతరాల పరిష్కారం, తుది నోటిఫికేషన్.. వీటికి చాలా పెద్ద సంఖ్యలో మనుషులను రంగంలోకి దించవలసి వస్తుందని గ్రహించాయని మంత్రి చెప్పారు.

"చాలా రాష్ట్రాలు మ్యాప్ ఆధారిత సబ్‌డివిజన్లను పూర్తి చేయడం గాని, లేదా స్థాన సంబంధిత రికార్డులను సమన్వయపరచలేదు. దీంతో పన్ను విధించే విషయంలో ఇప్పటి స్థిరాస్తి హద్దులు, విలువ, యాజమాన్య హక్కులకు సంబంధించిన రిజిస్టర్లలోని వ్యాపులు ఉపయోగించడానికి తగనివిగా ఉండిపోయాయి. రాజకీయ సంకల్పం, బలమైన సమన్వయం లేనిదే సర్వేల వేగం మందగిస్తుందని, అవి అసంపూర్తిగా మిగిలిపోతాయని మాకు అనుభవంలోకి వచ్చింది. ఈ కారణంగానే కేంద్ర ప్రభుత్వం ఒక కేంద్ర స్థాయి సమన్వయ కసరత్తుకు పూనుకోవాలని సంకల్పించింది. ఇది భూమి రికార్డులను 21వ శతాబ్దంలోకి తీసుకుపోనుంది" అని శ్రీ చంద్రశేఖర్ వివరించారు.

కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం సాంకేతికతపై ఆధారపడిందిగా ఉంటుందని మంత్రి వివరించారు. దీనిలో డ్రోన్లు, విమానాల ద్వారా గగనతల సర్వేల మాధ్యమ ప్రయోజనాలను అందుకుంటారని, సాంప్రదాయక పద్ధతుల్లో అయ్యే ఖర్చులో 10 శాతం ఖర్చు మాత్రమే అవుతుందని చెప్పారు. ఈ క్రమంలో కృత్రిమ మేధ (ఏఐ), జీఐఎస్‌లతో పాటు ఉన్నత కచ్చితత్వాన్ని ప్రదర్శించే పరికరాలను ఉపయోగిస్తారన్నారు. ఇది రాష్ట్రాలతో కలిసి క్షేత్ర వాస్తవాన్ని తెలియజేస్తుందని, విషయాల సక్రమతను ప్రకటిస్తుందని, కేంద్రం తన వంతుగా విధాన రూపకల్పన, ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు సాంకేతిక దన్నును సమకూరుస్తుందన్నారు. కార్యక్రమాన్ని అయిదు దశల్లో అమలుచేస్తారని, దీనిని 3 లక్షల చదరపు కిలోమీటర్ల గ్రామీణ వ్యవసాయ భూమి పరిధిలో మొదలుపెడతారని తెలిపారు. ఒకటో దశలో 2 సంవత్సరాలకు రూ.3,000 కోట్లు ఖర్చుపెడతారని మంత్రి చెప్పారు.

అర్బన్, పెరి-అర్బన్ భూ రికార్డుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక మార్గదర్శక కార్యక్రమం 'నక్షా'ను కూడా చేపడుతోంది అని మంత్రి తెలిపారు. దీనిని 150కి పైగా పట్టణ స్థానిక సంస్థల్లో ఇప్పటికే అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలు పెరగడం, ఎత్తయిన భవనాలను నిర్మిస్తూ ఉండడంతో వివాదాలు, తరచుగా అసాంప్రదాయక పరిష్కారాలు చోటు చేసుకొంటూ ఉండడం పెచ్చుమీరుతున్నాయన్నారు. ఈ కారణంగా, పట్టణ ప్రణాళిక, తక్కువ ఖర్చులో గృహ నిర్మాణం, నగరపాలక సంస్థల రెవెన్యూ.. వీటి కోసం సరి అయిన రికార్డులు అనేవి ఎంతయినా కీలకంగా మారుతున్నాయి అని మంత్రి శ్రీ చంద్రశేఖర్ వివరించారు.

రాష్ట్రాలు వాటి రిజిస్ట్రేషన్ వ్యవస్థలతోపాటు రెవెన్యూ కోర్ట్ కేస్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (ఆర్‌సీసీఎంఎస్)లను ఆన్‌లైన్ మాధ్యమంలోకి మళ్లిస్తూ, కాగితాలను ఉపయోగించని స్థితికి చేర్చేటట్లు భూ వనరుల విభాగం (డీఓఎల్ఆర్) ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. అంతేకాకుండా ఆటోమేటెడ్ వర్క్‌ఫ్లో పద్ధతుల్ని అవలంబించే విధంగా, పౌరులతోపాటు అధికారులకు ఎక్కడైనా సరే అందుబాటు సాధ్యపడేటట్లు చూడాలంటోందని కూడా ఆయన అన్నారు. దీనితో భూమికి సంబంధించిన కోర్టు కేసులను ఆరా తీయడం, వాటిని నిర్వహించడం, జవాబుదారుతనాన్ని ఖరారు చేయడం, జాప్యాలను తగ్గించడంలో సాయం అందగలదని ఆయన చెప్పారు.

కచ్చితమైన సర్వేలు మనలోని అత్యంత బలహీన వర్గాలకు సాయపడతాయని మంత్రి అన్నారు. చిన్న, సన్నకారు రైతులు, గిరిజన సముదాయాలు, గ్రామీణ మహిళలు.. వీరికి స్పష్టమైన భూమి హక్కులు విలాసాలేమీ కాదని, వారు దోపిడీ బారిన పడకుండా అవి తప్పక కాపాడతాయని ఆయన స్పష్టం చేశారు. భూమి రికార్డులతో ముడిపడి ఉండి, దీర్ఘకాలంగా పెండింగు పడ్డ దేశ ప్రజల పనిని పూర్తి చేయడానికి కేంద్రంతో కలిసి పనిచేయాల్సిందిగా రాష్ట్రాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. భూమి అనేది ఇక మీదట గందరగోళానికి, సంఘర్షణకూ కాక నమ్మకానికి, భద్రతకు, సమృద్ధికి ఒక మూలంగా మారే దేశాన్ని మనమందరం కలిసి నిర్మిద్దామని ఆయన అన్నారు. 'భూ-వివాదాల' నుంచి 'భూ-విశ్వాసం' దిశగా ముందడుగు వేయాల్సిన సమయం వచ్చేసింది అని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ, రిజిస్ట్రేషన్-స్టాంపుల శాఖ మంత్రి శ్రీ అనగాని సత్య ప్రసాద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, భూ పరిపాలన ప్రధాన కమిషనరు జి. జయలక్ష్మి, కార్యదర్శి శ్రీ మనోజ్ జోషీ జీ, భారత ప్రభుత్వ భూ వనరుల విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీ కునాల్ సత్యార్థి, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు, నిపుణులు, ఫీల్డ్ ప్రాక్టీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారుల పాలనలో పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

మెదక్, మే 16:ప్రత్యేకాధికారుల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో పారిశుధ్యంపై అడుగడుగునా నిర్లక్ష్యం కనిపిస్తున్నట్టు ఇప్పటికే చాలా కథనాలు వచ్చాయి. కాగా మెదక్ మండలంలో ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచుల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు.

గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్త చెదారం పేరుకు పోయింది. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామ మాత్రంగా పని చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వీధిదీపాలు పనిచేయడం లేదు. ముఖ్యంగా ఎండాకాలం కావడంతో ఆయా గ్రామాల్లో మోటార్లు మరమ్మతులు చేయకపోవడం, మిషన్ భగీరథ రాకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.

గ్రామాల ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించకపోవడంతో గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని, ఎవరికి చెప్పాలో తెలియడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పోక్సో, సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తతో ఉండాలి : డీఎస్పీ అబ్దుల్ రెహమాన్




భద్రాద్రి కొత్తగూడెం, మే 16 : ఉపాధ్యాయులు పోక్సో చట్టం, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. శుక్రవారం జిల్లా విద్యా శిక్షణా కేంద్రం కొత్తగూడెం నందు జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా పోక్సో చట్టం, బాలికల అక్రమ రవాణా, సైబర్ నేరాల గురించి ఉపాధ్యాయులకి వివరించారు. కేవలం నేరం చేయడమే కాకుండా, నేరాన్ని దాచిపెట్టడం కూడా నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన దగ్గర నుండి తిరిగి వెళ్లే వరకు కూడా ఉపాధ్యాయులే బాధ్యత వహించాలన్నారు. తెలియని కాల్స్ కు సమాధానం ఇవ్వడం వల్ల మన అకౌంట్ హ్యాక్ అయి అందులో ఉన్న సొమ్ము మొత్తం చోరీకి గురవుతుందని, అందుకే అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ కానీ వీడియో కాల్స్ కు కానీ సమాధానం ఇవ్వొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎన్.సతీశ్ కుమార్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, ఎస్ఐ విజయ, రిసోర్స్ పర్సన్లు సైదులు, మీరా హుస్సేన్, మురళి, హరిబాబు పాల్గొన్నారు.

## సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన 14 ఆదేశాలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రాలను కోరిన భారత జాతీయ మానవ హక్కుల సంఘం...

న్యూఢిల్లీ, మే 16:ప్రమాదకర వ్యర్థ పదార్థాలను మనుషులు తమ చేతులతో శుభ్రపరిచే పద్ధతి ఇప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉండటాన్ని దృష్టిలో పెట్టుకొని భారత జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్ఆర్‌సీ) రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులకు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలకులకు ఒక లేఖ రాసింది. సర్వోన్నత న్యాయస్థానం 2023లో ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు (డాక్టర్ బలరాం సింగ్ వర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా, 2023 ఐఎన్ఎస్‌సీ 950)లో భాగంగా జారీ చేసిన 14 ఆదేశాలను వెనువెంటనే అమలులోకి తీసుకువచ్చే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో ఎన్‌హెచ్ఆర్‌సీ సూచించింది. మనుషులు తమ చేతులతో మైలతోపాటు ప్రమాదకరమైన మురుగునీటి కాలవలను శుభ్రపరచే అమానవీయ, కుల ఆధారిత పద్ధతికి స్వస్తి చెప్పడమే ఈ ఆదేశాల ప్రధానోద్దేశం. ఈ పద్ధతి మానవ హక్కుల, మరీముఖ్యంగా ఆత్మగౌరవంతో జీవించే హక్కుతోపాటు చట్టం దృష్టిలో అందరూ సమానులే అన్న హక్కును కూడా తీవ్ర స్థాయిలో ఉల్లంఘించడం కిందకు వస్తుందని ఎన్‌హెచ్ఆర్‌సీ హెచ్చరించింది.

రాజ్యాంగం పరంగా, చట్టపరంగా తగిన రక్షణ ఏర్పాట్లు కల్పించడంతో పాటు ఆరు ప్రధాన నగరాలు.. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్..లలో పూర్తి నిషేధాన్ని విధిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఈ ఏడాది జనవరి 29న ప్రకటించినా దేశంలో కొన్ని ప్రాంతాల్లో మనుషులు తమ చేతులతోనే పారిశుద్ధ్య నిర్వహణ విధుల్ని నిర్వర్తిస్తుండటం ఇంకా కొనసాగుతూనే ఉందన్న కథనాలు ప్రసారమవుతూ ఉన్నాయని ఎన్‌హెచ్ఆర్‌సీ గమనించింది.

అందువల్ల, ఈ కింద ప్రస్తావించిన చర్యలను వెనువెంటనే అమలుచేయాలని ఎన్‌హెచ్ఆర్‌సీ సిఫారసు చేసింది..:

మనుషులు తమ చేతులతో పారిశుద్ధ్య నిర్వహణ పనులు పూర్తి చేసే పద్ధతిని నిషేధించిన సంగతిని, దీనికి సంబంధించిన న్యాయ సంబంధిత ఆదేశాలను స్థానిక అధికారులు, గుత్తేదారులు, సాధారణ ప్రజలు, ఆసక్తిదారులు... ఈ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి.

మనుషులు తమ చేతులతో పారిశుద్ధ్య నిర్వహణ పనులు పూర్తి చేసే పద్ధతి విషయంలో చట్టపరమైన, సామాజికపరమైన, మానవ హక్కుల పరమైన అంశాలను ప్రభుత్వ అధికారులకు, పారిశుద్ధ్య కార్మికులకు, సముదాయాలకు లోతైన అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలి;

వాస్తవిక సమయ ప్రాతిపదికన నియమాల పాలన, నివారణకు పూచీపడటం కోసం పక్కా పర్యవేక్షణ విధానాల్ని నిర్దేశించాలి;

పురోగతిపైన దృష్టి సారించడానికి, ఆచరణలో అంతరాలను గుర్తించడానికి, అన్ని స్థాయిలలోనూ జవాబుదారుతనం నెలకొనేలా జాగ్రత్త తీసుకోవడం కోసం క్రమం తప్పక పరిశీలన కొనసాగిస్తుండటంతో పాటు సమీక్షకు తగిన యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి.

సంబంధిత అధికారులు ఎనిమిది వారాల లోపల చర్యల నివేదికను దాఖలు చేయాలని కూడా ఎన్‌హెచ్ఆర్‌సీ పేర్కొంది.

## ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్




హైదరాబాద్, మే 16:దోమల నివారణకు ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టీ ప్రకాశ్‌గౌడ్ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి నుంచి శివాజీ చౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డెంగ్యూ జ్వరం దోమల ద్వారా వ్యాపించే వైరల్ వ్యాధి అని, దీని నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు.

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. పూల కుండీలు, పాత టైర్లు తదితర వాటిలో నీరు లేకుండా చూడాలన్నారు. ఫాగింగ్ మెషిన్లు, స్ప్రే యంత్రాల సాయంతో దోమల నివారణ చేపట్టాలని అధికారులకు సూచించారు. డెంగ్యూ లక్షణాలు జర్వం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, వాంతులు, దద్దుర్లు వంటివి ఉంటాయన్నారు. డెంగ్యూకు నిర్దిష్టమైన చికిత్స లేదన్నారు. కానీ లక్షణాలను తగ్గించేందుకు వైద్య సహాయం అవసరమన్నారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఇంటింటా దోమల నివారణకు దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో మాత్రమే దోమలపై విజయవంతంగా పోరాడగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## సింధూర్ విజయం ఎనలేనిది : మంత్రి టీజీ భరత్




అమరావతి, మే 16:పాకిస్తాన్, ఉగ్రమూకలపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో ఎన్డీఏ చేపట్టిన తిరంగా యాత్రలో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన యాత్రకు పరిశ్రమల శాఖ మంత్రి భరత్ పాల్గొని ప్రారంభించారు. ఇందుకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు పార్థసారథి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు సురేష్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో వీరోచితంగా పోరాడడంతో విజయం దక్కిందన్నారు. ఈ క్రమంలో భారత త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా ఆత్మీయమైన సంఘీభావం తెలియజేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వై.నాగేశ్వరరావు యాదవ్, కెవి సుబ్బారెడ్డి, నంద్యాల నాగేంద్ర పద్మలతా రెడ్డి, మధు, జేమ్స్, హనుమంతరావు చౌదరి, రామాంజనేయులు, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకంగా రక్షణ కవచం - మరో 50వేల కోట్లకు ప్రతిపాదనలు

### -ప్రధానితో భేటీతో త్రివిధ దళాధిపతులు ప్రస్తావన
### -వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఆమోదానికి చాన్స్
### -సైనిక బలం వృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

న్యూఢిల్లీ, మే 16:ఆపరేషర్ సిందూర్‌తో భారతదేశం రక్షణ కవచంలో సైనిక బలం.. బలగం సత్తా, సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలు అంచనా వేశాయి. ఇక భారత ప్రభుత్వం కూడా ఈ బలాన్ని బలగాన్ని మరింత పదును పెట్టేందుకు కొత్త పద్దును తెరుస్తోంది. సైనిక బలగాలను పెంచాలి. ఆయుధాలు సమకూర్చాలి. తిరుగులేని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. భారత్ వైపు శత్రువులు కనీసం తొంగి చూడ్డానికి వీలు లేకుండా.. మేడ్ ఇన్ ఇండియా ఆయుధ సామర్థ్యాన్ని మరింత తీర్చిదిద్దేందుకు అనుబంధ బడ్జెట్టును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశ పెట్టనుందని సమాచారం.

ఆపరేషన్ సిందూర్‌లో మేడ్-ఇన్-ఇండియా ఆయుధాల విశ్వసనీయత ప్రపంచానికి తెలిసింది. 21వ శతాబ్దపు యుద్ధంలో మేడ్ ఇన్-ఇండియా రక్షణ పరికరాల సత్తాను ప్రపంచం గుర్తించింది. ఇదే అంశాన్ని ప్రధాని మోదీ ప్రజలకు వివరించారు. ఆకాశ్, బ్రహ్మోస్.. ఇలా మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలు పాక్ భూతలాన్ని కకావికలం చేశాయి.

ఇక ఈ స్థితిలో సైనిక బలగాలకు ఆయుధాలు, మందుగుండు సామగ్రి కొనుగోలుకు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధునికీకరించటానికి అనుబంధ బడ్జెట్‌కు

## బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరికో ప్రాణదానం : టీజీ వెంకటేష్



అమరావతి, మే 16:: కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరో ప్రాణాపాయం నుంచి కోలుకున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. టీజీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో గ్రూపు రాజకీయాల వల్ల అభివృద్ధి బాగా కుంటుపడేదన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవడం వల్ల పనులు సక్రమంగా జరిగేవి కావన్నారు. ఎంతో మంది రోగులకు ఉపయోగపడే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కోసం స్థల సేకరణకు ఎంతగానో అడ్డుకున్నారని, ఈరోజు అదే బెడ్ బ్యాంకు వల్ల సంవత్సరానికి పదివేల యూనిట్ల బ్లడ్ ఇవ్వగలుగు తున్నామన్నారు.దీని ద్వారా ఎంతో మంది రోగులకు ప్రాణాపాయం తప్పుతుందన్నారు. అలాగే పంచలింగాల వద్ద రైల్వే ప్రాజెక్టును అప్పటి కేంద్ర రైల్వే సహాయక మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సహకారంతో తీసుకురావడం జరిగిందని, దానిని కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించారన్నారు. అది ఇప్పుడు త్వరలోనే ప్రారంభం కానుందని టీజీ తెలిపారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు పెట్టిన తర్వాత ప్రతి ఒక్కరిలో రక్తదానంపై మంచి అవగాహన కలిగిందన్నారు. అప్పటి కంటే ముందే కర్నూల్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత కర్నూలు రెడ్ క్రాస్ సొసైటీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, కేజీ గోవింద్ రెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, శ్రీనివాస్, ఎస్కే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా సేవలు మరుపురానివి
### మాజీ ఎంపీ టీజీకి క్రీడా సంఘాల కితాబు

క్రీడాదాత మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ క్రీడారంగానికి చేసిన సేవలు మరుపురానివని జిల్లా క్రీడా సంఘ ప్రతినిధులు కొనియాడారు. శుక్రవారం టీజీ వెంకటేష్ తన నివాసంలో కలిసి క్రీడా సంఘ నేతలు పూలమొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అథ్లెటిక్స్, రగ్బీ, హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, హాకీ, రైఫిల్ షూటింగ్, పవర్ లిఫ్టింగ్, శిలంబం, ఫుట్ బాల్, మాస్టర్ అథ్లెటిక్స్, సాఫ్ట్ టెన్నిస్, జిమ్నాస్టిక్స్, టెన్నిస్, సైకిల్ పోలో, కరాటే, టైక్వాండో, సాఫ్ట్ బాల్, స్వే మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్, రెజ్లింగ్, షూటింగ్ బాల్ తదితర క్రీడాంశాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొని కరచాలనంతో శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, సురేంద్ర, హర్షవర్ధన్ సుధీర్, సీనియర్ క్రీడాకారులతో పాటు జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## ఈ నెల 26 వరకు ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫీజుల స్వీకరణ

హైదరాబాద్, మే 16: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల ఫీజును ఈ నెల 26 వరకు స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్), ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) తదితర కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజులను ఈ నెల 26వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని పేర్కొన్నారు.

రూ.300 అపరాధ రుసుముతో 30వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లిలిలి.నీబఎజీనితిజీ.జీఞ.తిని లో చూసుకోవచ్చని చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత : డిప్యూటీ మేయర్

హైదరాబాద్, మే 16: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే దోమలను అరికట్టవచ్చని చెప్పారు. నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా తార్నాక డివిజన్లోని పలు కాలనీలలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ అవగాహన కరపత్రాలను ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డెంగ్యూ లాంటి వ్యాధులను నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల ఉత్పత్తిని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను నెరవేర్చాలని కోరారు.

ప్రజల్లో పారిశుద్ధ్యంపై మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

ప్రతి ఇంటిలో పరిశుభ్రత పాటించడం, నిల్వ నీటిని తొలగించడం, నీటి ట్యాంకులను మూసి ఉంచడం, వాడిన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను సక్రమంగా తొలగించడం వంటి చర్యలు పాటించాలని కోరారు.

ప్రభుత్వ సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాలు, విద్యాసంస్థలు, పౌరుల మధ్య సమన్వయం ఉంటేనే డెంగ్యూ వంటి వ్యాధులను పూర్తిగా నియంత్రించగలమన్నారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం అధికారులు దుర్గాప్రసాద్, రాజశేఖర్, ప్రదీప్, నర్సింగ్, జుబేర్, జాఫర్, ఫరూక్, మహమ్మద్, అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి కావాలి.. కలెక్టర్ రంజిత్ బాషా



అమరావతి, మే 16: ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 17వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ప్రజా వేదిక, సి క్యాంప్ రైతు బజార్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పార్క్ భూమి పూజ కార్యక్రమాలకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏపీ సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్ ) కి సంబంధించి ప్రజల నుండి అర్జీలు తీసుకునేందుకు గాను కౌంటర్ ఏర్పాటు చేయడంతో పాటు బ్యానర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా, డిఆర్డిఎ పిడి లను ఆదేశించారు.. స్టేజ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు, కాన్వాయ్, విఐపి పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పార్క్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లో కిందకి ఉన్న కరెంట్ తీగలను 20అడుగుల పైకి లేపాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ షాప్ లు అన్ని మునుపటిలాగే తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల విడుదల

తిరుపతి, మే 16:తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను మే 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం మే 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు మే 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.

**22న ఆర్జిత సేవా టికెట్ల విడుదల**

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల పవిత్రోత్సవాల టికెట్లను మే 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.

22న వర్చువల్ సేవల కోటా విడుదల

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను మే 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

23న అంగప్రదక్షిణం టోకెన్లు..

ఆగస్టు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మే 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా..

శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల ఆన్ లైన్ కోటాను మే 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.

వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా..

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఆగస్టు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మే 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ఆగస్టు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మే 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల..

తిరుమల, తిరుపతిలలో ఆగస్టు నెల గదుల కోటాను మే 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

29న శ్రీవారి సేవా కోటా విడుదల

శ్రీవారి సేవ(తిరుమల మరియు తిరుపతి), పరకామణి సేవ, నవనీత సేవ, టీమ్ లీడర్స్ (సీనియర్ సేవక్స్) సేవల జూలై నెల కోటాను మే 29న ఉదయం 11 గంటలకు విడుదల చేస్తారు.

# ఆధార్ ప్రామాణీకరణ 150 బిలియన్ లావాదేవీలను దాటింది, ఇది భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరియు సంక్షేమ సేవలకు శక్తినిచ్చింది

న్యూఢిల్లీ, మే 16:ఆధార్ ప్రామాణీకరణ లావాదేవీల మొత్తం సంఖ్య 150 బిలియన్లు (15,011. 82 కోట్లు) దాటింది, ఇది భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ప్రయాణంలో మరియు విస్తృత ఆధార్ పర్యావరణ వ్యవస్థకు ఒక మైలురాయిగా నిలిచింది.

ఈ మైలురాయి ఆధార్ యొక్క విస్తృత వినియోగం మరియు ప్రయోజనాన్ని మరియు దేశంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని హైలైట్ చేస్తుంది. ప్రారంభం నుండి ఏప్రిల్ 2025 చివరి నాటికి సంచిత సంఖ్యను సాధించారు.

ఆధార్ ఆధారిత ప్రామాణీకరణ జీవన సౌలభ్యానికి, ప్రభావవంతమైన సంక్షేమ డెలివరీలో మరియు సేవా ప్రదాతలు అందించే వివిధ సేవలను స్వచ్ఛందంగా పొందడంలో అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ఏప్రిల్‌లోనే దాదాపు 210 కోట్ల ఆధార్ ప్రామాణీకరణ లావాదేవీలు జరిగాయి, ఇది 2024లో ఇదే నెల కంటే దాదాపు 8% ఎక్కువ.

ఆ-కేవైసీ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది

బ్యాంకింగ్ మరియు నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవలు వంటి రంగాలలో కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో మరియు వ్యాపార సౌలభ్యాన్ని జోడించడంలో ఆధార్ వ-ఐఙఅ సేవ కీలక పాత్ర పోషిస్తూనే ఉంది.ఏప్రిల్ 2025లో జరిగిన మొత్తం ఆ-కేవైసీ లావాదేవీల సంఖ్య (37.3 కోట్లు) గత సంవత్సరం ఇదే కాలంలో జరిగిన సంఖ్యల కంటే 39.7% ఎక్కువ. 30 ఏప్రిల్ 20 25 నాటికి ఆ-కేవైసీ లావాదేవీల సంచిత సంఖ్య 2393 కోట్లు దాటింది.

UIDAI ముఖ ధృవీకరణ పెరుగుతోంది

UIDAI ద్వారా దేశీయంగా అభివృద్ధి చేయబడిన AI/ML ఆధారిత ఆధార్ ముఖ ప్రామాణీకరణ పరిష్కారాలు స్థిరమైన ట్రాక్షన్‌ను చూస్తున్నాయి. ఏప్రిల్‌లో దాదాపు 14 కోట్ల లావాదేవీలు జరిగాయి, ఇది ఈ ప్రామాణీకరణ పద్ధతిని స్వీకరించడాన్ని మరియు ఆధార్ నంబర్ హోల్డర్లకు ఇది ఎలా సజావుగా ప్రయోజనం చేకూరుస్తుందో సూచిస్తుంది.

ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలోని 100 కంటే ఎక్కువ సంస్థలు ప్రయోజనాలు మరియు సేవలను సజావుగా అందించడానికి ముఖ ప్రామాణీకరణను ఉపయోగిస్తున్నాయి.

# నేపాల్‌లోని ఖాట్మండులో జరిగిన 1వ సాగర్‌మాత సంబాద్‌లో కేంద్ర మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్



న్యూఢిల్లీ, మే 16:నేపాల్‌లోని ఖాట్మండులో ఈరోజు నిర్వహిస్తున్న సాగర్‌మాత సంబాద్ ప్రారంభ సమావేశంలో కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంత్రులు మరియు వాతావరణ నాయకుల భాగస్వామ్యంతో 'వాతావరణ మార్పు, పర్వతాలు మరియు మానవత్వం యొక్క భవిష్యత్తు' అనే థీమ్‌తో ఉన్నత స్థాయి ప్రపంచ సంభాషణ జరిగింది.

ఈ సదస్సులో ప్రసంగించిన శ్రీ భూపేంద్ర యాదవ్, ప్రపంచ వాతావరణ చర్యలకు భారతదేశం యొక్క అచంచలమైన నిబద్ధతను మరియు హిమాలయాలు మరియు ఇతర పర్వత పర్యావరణ వ్యవస్థలను రక్షించడానికి సహకార ప్రయత్నాల అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రపంచ వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడానికి భారతదేశం యొక్క అంకితభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. "ఈ చారిత్రాత్మక సమావేశంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. 'ఆకాశ శిరస్సు' అని అర్థం వచ్చే సాగర్‌మాత అనే పేరు మన గ్రహం యొక్క జీవనాధారంగా ఉండే పర్వతాలను రక్షించడంలో మనం వహించే ఘనత మరియు బాధ్యతను సముచితంగా సంగ్రహిస్తుంది'' అని ఆయన పేర్కొన్నారు.

సంబాద్‌కు ఆతిథ్యం ఇచ్చినందుకు శ్రీ యాదవ్ నేపాల్‌ను ప్రశంసించారు మరియు భారతదేశం దాని విస్తారమైన హిమాలయ ప్రాంతంతో, దాని పర్వత పొరుగువారితో ఉమ్మడి పర్యావరణ మరియు సాంస్కృతిక బంధాన్ని పంచుకుంటుందని పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 25% మందికి నిలయంగా ఉన్నప్పటికీ, దక్షిణాసియా చారిత్రక ప్రపంచ అూ? ఉద్గారాలలో 4% మాత్రమే కలిగి ఉందని ఆయన నొక్కి చెప్పారు.

వాతావరణ సంక్షోభం యొక్క భారం అభివృద్ధి చెందుతున్న దేశాలపై అసమానంగా పడుతూనే ఉందని, అభివృద్ధి చెందిన దేశాలు వాతావరణ ఆర్థిక సహాయం, సాంకేతిక బదిలీ మరియు సామర్థ్య నిర్మాణానికి తమ నిబద్ధతలను నెరవేర్చడంలో చాలా దూరంగా ఉన్నాయని మంత్రి నొక్కి చెప్పారు.

భారతదేశం మరియు నేపాల్ ప్రాంతం వంటి ఎత్తైన ప్రదేశాలలో నివసించే పర్యావరణ వ్యవస్థల యొక్క అపారమైన జీవవైవిధ్య విలువను శ్రీ యాదవ్ మరింతగా నొక్కి చెప్పారు. సరిహద్దుల మధ్య పరిరక్షణ ప్రయత్నాలను మెరుగుపరచాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు, మంచు చిరుతలు, పులులు మరియు చిరుతపులులు వంటి జాతుల ఉమ్మడి రక్షణ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి అంతర్జాతీయ బిగ్ క్యాట్స్ అలయన్స్ కింద అన్ని హిమాలయ దేశాలు సహకరించాలని పిలుపునిచ్చారు. "సంరక్షణ నైపుణ్యాన్ని పెంపొందించడం, కీలకమైన చొరవలకు నిధులు సమకూర్చడం మరియు ఈ ఐకానిక్ జాతుల రక్షణ కోసం ఒక జ్ఞాన భాండాగారాన్ని సృష్టించడం ఈ కూటమి లక్ష్యం" అని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రారంభించిన ప్రాజెక్ట్ స్నో లెపర్డ్ యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ, శ్రీ యాదవ్ ఇలా అన్నారు, "ఫిబ్రవరి 2020లో వలస జాతులపై జరిగిన 13వ కోప్ సమావేశంలో, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఎగువ హిమాలయాలలో మంచు చిరుతపులి మరియు దాని ఆవాసాలను రక్షించడం యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపారు. ఈ దార్శనికతకు అనుగుణంగా, భారతదేశం 2019 మరియు 2023 మధ్య నిర్వహించిన తన మొదటి సమగ్ర మంచు చిరుతపులి జనాభా అంచనాను భారతదేశం అంతటా నిర్వహించింది, ఇది ప్రపంచ జనాభాలో దాదాపు 10-15% ప్రాతినిధ్యం వహిస్తుంది."

పర్వత ప్రాంతాల ఉమ్మడి పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి ప్రపంచ చర్య కోసం ఐదు అంశాల పిలుపును కూడా మంత్రి వివరించారు.

మెరుగైన శాస్త్రీయ సహకారం: పరిశోధన సహకారాన్ని బలోపేతం చేయడం మరియు క్రయోస్ఫిరిక్ మార్పులు, జల చక్రాలు మరియు జీవవైవిధ్యాన్ని పర్యవేక్షించడం.

వాతావరణ స్థితిస్థాపకతను నిర్మించడం: వాతావరణ అనుసరణ చర్యలు, హిమనదీయ సరస్సు అవుట్‌బర్స్ట్ వరదలు (ఉఔాఈలు) వంటి విపత్తుల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు మరియు పర్వత ప్రాంతాలలో వాతావరణ-స్థితిస్థాపక మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టడం.పర్వత సమాజాలను సాధికారపరచడం: స్థానిక సమాజాల సంక్షేమం, అవసరాలు మరియు ఆకాంక్షలు విధాన రూపకల్పనలో మరియు హరిత జీవనోపాధి మరియు స్థిరమైన పర్యాటకం నుండి వారి ప్రయోజనం యొక్క గుండె వద్ద ఉన్నాయని నిర్ధారించడం. వారి సాంప్రదాయ జ్ఞానం ఒక అమూల్యమైన వనరు.

గ్రీన్ ఫైనాన్స్ అందించడం: అనుసరణ మరియు ఉపశమన వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయడానికి పర్వత దేశాలకు ఒఔఈఅఅఅ మరియు దాని పారిస్ ఒప్పందం ప్రకారం తగినంత మరియు ఊహించదగిన వాతావరణ ఫైనాన్స్‌ను అందుబాటులో ఉంచడం.

పర్వత దృక్పథాలను గుర్తించడం: పర్వత పర్యావరణ వ్యవస్థల యొక్క ప్రత్యేకమైన దుర్బలత్వాలు మరియు సహకారాలు ప్రపంచ వాతావరణ చర్చలు మరియు స్థిరమైన అభివృద్ధి అజెండాలలో సముచితంగా ప్రదర్శించబడుతున్నాయని నిర్ధారించడం.

''మన ఉమ్మడి పర్యావరణ వారసత్వాన్ని కాపాడుకోవడానికి నేపాల్ మరియు అన్ని పర్వత దేశాలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి భారతదేశం సిద్ధంగా ఉంది. వసుధైవ కుటుంబకం - ప్రపంచం ఒకే కుటుంబం - అనే స్ఫూర్తితో మన పవిత్ర పర్వతాలు ఆశ మరియు స్థిరత్వానికి దీపాలుగా నిలుస్తాయని మనం నిర్ధారించుకోవాలి" అని శ్రీ యాదవ్ ముగించారు.

ఈ కార్యక్రమంలో నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ కె. పి. శర్మ ఓలి, విదేశాంగ మంత్రి డాక్టర్ అర్జు రాణా డ్యూబా, చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ శ్రీ జియావో జీ మరియు ఆూఖ29 అధ్యక్షుడు మరియు అజర్‌బైజాన్ పర్యావరణ మంత్రి శ్రీ ముఖ్తార్ బాబాయేవ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మే 16(నేటి నిజం ప్రతినిది) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ ,విధానాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు . ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు.

భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు . భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కు ప్రధాని అపాయింట్‌మెంట్ - అర్ధంతరంగా ముగిసిన అనంత పర్యటన

అనంతపురం బ్యూరో, మే 16 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ అనంతపురం జిల్లా పర్యటన అర్ధాంతరంగా ముగిసింది. ప్రధానమంత్రి తో అపాయింట్మెంట్ లభించడంతో ఆయన తన పర్యటన కుదించుకొని తిరుగు ప్రయాణం అయ్యారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న లోకేష్ మధ్యాహ్నం తన పర్యటనను ముగించుకున్నారు. ఈనెల 17వ తేదీన అనంతపురం జేఎన్టీయూ కాన్వకేషన్ లో గవర్నర్ తో కలిసి పాల్గొనాలి. కాగా, ఢిల్లీలో ప్రధాని మోడీలో అపాయింట్మెంట్ ఖరారు అయినట్లు సమాచారం రావడంతో ఆయన అన్ని కార్యక్రమాలు రద్దు అయ్యాయి. జిల్లా పార్టీ నాయకులతో జరగాల్సిన సమావేశం తిరంగా ర్యాలీ సైతం రద్దయిపోయింది. విజయవాడకు చేరుకున్న అనంతరం నారా లో కేష్ అక్కడ నుంచి ఢిల్లీ వెళ్లే అవకాశాలున్నాయి.

# హెచ్ టి యు తెలంగాణ స్టేట్ డైరెక్టర్‌గా డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి



హైదరాబాద్ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హోప్ థియాజికల్ యూనివర్సిటీ టాటా మని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి హెచ్ టి యు తెలంగాణ స్టేట్ డైరెక్టర్ గా నియామితులైనారు. ఈ మేరకు హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమం లో ఎక్స్ మినిస్టర్ సముద్రాల వేణుగోపాల చారి, ఐఏఎస్ రిటైర్డ్ డాక్టర్ రెవిరెన్స్ చంద్రవదన, ప్రిన్సిపల్ సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ జాయింట్ స్టేట్స్ ఆఫ్ ఏపీ, వి. సంజయ్ నాయుడు, రిటైర్డ్ జడ్జి మధుసూదన్ , హెచ్ టి యు చైర్మన్ డేవిడ్, హెచ్ టి యు నేషనల్ డైరెక్టర్ డి. పాండు ప్రేమ్ కుమార్ చేతులు మీదుగా డైరెక్టర్ ఆఫ్ హెచ్ టి యు స్టేట్ ఆఫ్ తెలంగాణ పోస్టు ను అందుకున్నారు. తనపై గల నమ్మక తో తనకు ఈ పోస్ట్ ను ఇచ్చి నందులకు సర్వదా కృతజ్ఞురాలిగా ఉంటూ పోస్ట్ న్యాయం చేయటానికి కృషి చేస్తానన్నారు.మీ అందరి సహకారం మీరు నాకు తోడుండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

# ప్రధానమంత్రి మోదీ పరిశుభ్రమైన మరియు సమానమైన రవాణా దార్శనికతకు మరింత ఊపు




న్యూఢిల్లీ, మే 16:కేంద్ర ప్రాయోజిత PM E-డ్రైవ్ చొరవ కింద ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించాలని కోరుతూ కర్ణాటక ప్రభుత్వం నుండి భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు అధికారిక ప్రతిపాదన అందింది. కీలక నగరాల్లో పట్టణ ప్రజా రవాణా వ్యవస్థలను మెరుగుపరచాల్సిన అవసరాన్ని పేర్కొంటూ కర్ణాటక రవాణా మంత్రి శ్రీ రామలింగ రెడ్డి రాష్ట్ర అభ్యర్థనను సమర్పించారు.

సానుకూలంగా స్పందించిన కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో చర్చలు జరిపి, కేంద్రం నుండి పూర్తి మద్దతును కర్ణాటక ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. కేటాయింపు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని మరియు కర్ణాటక దశలవారీగా మరియు ప్రాధాన్యతా పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులను అందుకుంటుందని కేంద్ర మంత్రి ధృవీకరించారు.

''భారత ప్రభుత్వం నుండి కర్ణాటకకు అన్ని రకాల మద్దతు లభిస్తుందని నేను నిర్ధారిస్తాను" అని శ్రీ హెచ్.డి. కుమారస్వామి అన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, మేము భారతదేశం అంతటా ప్రజా రవాణాను మారుస్తున్నాము. PM Eడ్రైవ్ కింద కర్ణాటకకు ఖచ్చితంగా బస్సులు అందుతాయి."

PM E-డ్రైవ్ చొరవ కింద 9 ప్రధాన నగరాలకు 14,000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించబడతాయి. ఛార్జింగ్ స్టేషన్లు, బస్ డిపోలు మరియు వాహన నిర్వహణ వ్యవస్థలతో సహా సంబంధిత మౌలిక సదుపాయాలను కూడా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చర్చలు జరిగాయి.

గుర్తించబడిన పట్టణ సమూహాలలో వేగవంతమైన విస్తరణను నిర్ధారించడానికి అమలు నమూనాలను రెండు వైపుల అధికారులు అన్వేషించారు.

కేంద్ర మంత్రి ఇలా అన్నారు: "మేము బస్సులను పంపిణీ చేయడం మాత్రమే కాదు - భారతదేశ ప్రజలకు మేము క్లీనర్, స్మార్ట్ మరియు మరింత సమగ్ర రవాణా భవిష్యత్తును నిర్మిస్తున్నాము. కర్ణాటక రవాణా మంత్రి శ్రీ రామలింగారెడ్డికి నా పూర్తి సహకారం మరియు మంత్రిత్వ శాఖ సహకారం ఉంది."

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రారంభించబడిన ఖఓ ఇ-డ్రైవ్ చొరవ, 14,028 ఎలక్ట్రిక్ బస్సులతో సిటీ బస్సు కార్యకలాపాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ పథకం 01.04. 2024 నుండి 31.03.2026 వరకు రెండు సంవత్సరాల కాలంలో ?10,900 కోట్ల వ్యయంతో అమలులోకి వచ్చింది.

భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మరియు వాటాదారుల సహకారంతో ఈ పరివర్తనాత్మక లక్ష్యాన్ని సాధించడానికి కట్టుబడి ఉంది.

# కొండా సురేఖ అన్ని నిజాలే చెప్పారు : కేటీఆర్

హైదరాబాద్, మే 16: మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా శుక్రవారం ఆసక్తికర ట్వీట్ చేశారు. 'చివరకు కొన్ని నిజాలు మాట్లాడినందుకు మంత్రి కొండా సురేఖకి చాలా అభినందనలు. తెలంగాణలో కాంగ్రెస్ "కమిషన్ సర్కార్" నడుస్తోంది. ఇది ఇప్పుడు అందరికీ తెలిసిన ఓ బహిరంగ రహస్యంగా మారింది.

ఈ 30% కమిషన్ ప్రభుత్వంలో మంత్రులు, వారి సహచర మంత్రుల ప్రకారమే, భారీ కమిషన్ తీసుకోకుండా ఫైళ్లపై సంతకాలు పెట్టరని చెబుతున్నారు. కాంట్రాక్టర్లు సచివాలయం లోపలే ధర్నా చేయడం ద్వారా ఈ ప్రభుత్వం కమిషన్ వ్యవహారాన్ని బహిర్గతం చేశారు. ఇలాంటి మంత్రులందరి పేర్లు చెప్పి సిగ్గుపడేలా చేయాలని నేను కొండా సురేఖని కోరుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ మీరు నియమించిన సొంత మంత్రి చేసిన ఆరోపణలపై దర్యాప్తు విచారణకు ఆదేశించగలరా?' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా వ్యవసాయ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగుల ఎన్నికలు

హైదరాబాద్, మే 16: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని నాన్ టీచింగ్ ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్షులుగా మాజీ అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ యాదవ్, పీ మహేష్ రెండు ప్యానళ్లుగా ఏర్పడి బరిలో నిలిచారు. తమదంటే తమది గెలుపుగా గత వారం రోజులుగా ప్రచారం నిర్వహించుకున్నారు. రాజేంద్రనగర్ క్యాంపస్ లోనే దాదాపు 400 ఓటర్లు ఉండడంతో ఎక్కువ ప్రచారం ఇక్కడే నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 697 ఓట్లు ఉండగా, అందులో ఇటీవల ఇద్దరు వ్యక్తులు రిటైర్డ్ అయ్యారు. దాదాపుగా శుక్రవారం 95% ఓటింగ్ జరిగిందని, శనివారం రాజేంద్రనగర్‌లోని క్యాంపస్‌లో ఓట్ల లెక్కింపు ఉంటుంది. గత కొన్నేళ్లుగా చేయడం వల్ల ఈసారి కూడా తమదే గెలుపని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సభ్యులు కొత్త తరాన్ని కోరుకుంటున్నారంటూ ప్రత్యర్థి పీ మహేష్ తమదే గెలుపుగా భావిస్తున్నారు.

## జీవజలం చలం

### సాహిత్య స్మారకోపన్యాస సభ

18.5.2025 ఆదివారం సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతి, కాన్ఫరెన్స్ హాలులో
చలం సాహిత్య స్మారకోపన్యాస సభ జరుగుతుంది

బలం స్త్రీ, ప్రేమలేఖల గ్రంథాలపై
కె. ఎన్. మల్లీశ్వరి, నెల్లుట్ల రామాదేవి ప్రసంగిస్తారు

మామిడి హరికృష్ణ ఆప్తవాక్యం పలుకుతారు

చలం స్త్రీ, ప్రేమలేఖలలోని కొన్ని ముఖ్య భాగాలను -
డా. సలీమా, డా. లక్ష్మీ అసిరెడ్డి, డా. దాసోజు పద్మావతి, డా. శ్రీ భాష్యం అనురాధ,
నస్రీన్ ఖాన్ లు వినిపిస్తారు

ఈ సభకు మీరు తప్పక రావాలని మనవి

-- నాళేశ్వరం శంకరం
కన్వీనర్, చలం భావన



